హిందూధర్మశాస్త్రములో మార్పులు చాలాఅవసరమనితోచుచున్నది. ఏట్టిమార్పు లుండవలయునను విషయములో సనాతనులకును తదితరులకును అభిప్రాయ భేదములున్నవి. సనాతనులు ఏదైనంతవరకు ఉన్నదున్నట్లుగానే ఉంచవలెననుపట్టింపుకలవారు. వారితోభిన్నించువారు అనగా సంస్కారులు, ఆర్యసామాజికులు, బ్రహ్మసామాజికులు, కాంగ్రెసువారైన హిందువులు మున్నగువర్గాలవారందరును మార్పునుకోరుచున్నారు. సనాతనులవాదము ప్రకారము ఉన్నదున్నట్లుగా ఉండనిచ్చుట అన్నవాదమునందు అర్థము కావరాదు. ధర్మశాస్త్రములలో ఉన్నప్రకారము ఉండనీయవలెనా? ఇప్పుడాచారములో నున్నదానిని అట్లే ఉండనీయవలెనా? లేక బ్రిటిషుకోర్టుల తీర్పులను అట్లేఉండనీయవలెనా? బోధయగుటలేదు. ఈమూడును అసంభవముగువనులే. ధర్మశాస్త్రాలన్నియు పరస్పరభిన్నములే. వాటిలోచెప్పిన చాలా ఆచారాలు ఇప్పుడు వర్తించుటలేదు. మరియు వ్యవహార కాండను, ప్రాయశ్చిత్తకాండను ఇంగ్లీషువారువచ్చిన తర్వాత పూర్తిగాఎగురగొట్టినారు. ఇకఆచారము అందమూ ఒక్కొక్క శతాబ్దములో ఒక్కొక్క ప్రాంతములో భిన్నభిన్నమర్యాదలుఆచారాలువర్తించుచువచ్చినవి. ఒకప్రాంతపు ఆచారాలు ఇంకొకప్రాంతములో అనాచారాలుగా పరిగణింపబడుచున్నవి. నంబూద్రీల ఆచారాలు అరవవారికి సరిపోవు. అరవవారి ఆచారాలు బంగాలీలకు సరిపోవు. కాశ్మీరు ఆచారాలను ఆంధ్రులు అసహ్యించుకొందురు. ఇక బ్రిటిషుకోర్టులన్యాయమందమూ అదియు అధ్వాన్నముగానేఉన్నది. ఒక హైకోర్టుతీర్పు ఇంకొక హైకోర్టుతీర్పుతో ఒకేవిషయమున భిన్నించును. అదే హైకోర్టుపూర్వం చేసినతీర్పును మరొక కాలములో తలక్రిందుచేయును. ఇవన్నియు ఇట్లుండగా లండనులోకూర్చున్న ప్రీవీకౌన్సిలులోని ఆధునిక శ్వేతమహర్షులు మనహైకోర్టులతీర్పులను పలుమారు తలక్రిందుచేయుచున్నారు. ఇట్టి దుర్గతిలో మనము జీవించుచున్నాము. ఇంతటితో వ్యవహారమాగలేదు బరోడా, ఇందూరు కాశ్మీరు, తిరువాన్కూరు, మైసూరు, సంస్థానాలలో హిందూధర్మములో అత్యావశ్యకరములు మార్పులు కావింపబడినవి. బరోడాలో విడాకుల శాసనమునుచేసినారు. ఇతరత్ర అస్పృశ్యతను తొలగించినారు. మరొకతావున వృద్ధ బాల్యవివాహాలు నిషేధించినారు. ఇంకొకతావులో పెండ్లిండ్లలోను తద్దినాలలోను దుబారావ్యయంకాకుండా శాసించినారు. ఇట్టివెన్ని యోమార్పులు జరిగినవి. ఇట్టిగందరగోళమును గమనించినతర్వాత ఏదైనా ఏకముఖముగావర్తించు హిందూకోడ్ ఒకటి ఉండుట అవసరమని స్ఫురింపక మానదు

ఇప్పుడు చెప్పబోయినదేమంటే హిందూవివాహశాసనములో మార్పు కావలెననియు హిందువులు బహుభార్యలను చేసుకొనుచుండిరనియు, అట్టిదినిషేధింపబడవలెననియు ఒక చిత్తుశాసనము ఢిల్లీశాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. వివాహసమస్యవంటి క్లిష్టసమస్య ఇంకొకటిలేదు. వివాహము కేవలము స్త్రీ పురుషులకు — ఇద్దరు వ్యక్తులకే సంబంధించిన ఒకప్రైవేటు విషయమైననుదానిలో సంఘము జోక్యముకలిగించుకొన్నంత ఎక్కువగా మరేసమస్యయందును కలిగించుకోలేదు. ప్రపంచములోని అన్నియితర మతాలలోను వివాహవిచ్ఛేదమునకుకావలసినన్ని అవకాశాలున్నవి. కాని హిందూసంఘములో ఒకసారు వివాహమనేతేతు జరిగినతర్వాత అదివిచ్ఛేదముకానేరదు. మొదటి మూడుజాతులలోను శూద్రులలోనిపైతెగలలోను స్త్రీ వితంతువైన పునర్వివాహములేదు. పురుషునికైతే కావలసినన్ని సౌకర్యాలున్నవి. ఎంతమంది భార్యలనైననుచేసుకొనవచ్చును. పురుషుడు భార్యయుండగా రెండవభార్యను చేసుకొన్నట్లైన మొదటిభార్యగతి యేమికావలెను. ఆమెకు విడాకులుపొందు అధికారము లేకపోయెను. అందుచేత పురుషుడు ఇట్టి అన్యాయముచేయకుండా నిరోధించుట అవసరమేయగును. అయితేబహుభార్యాత్వమునకు కొన్నికారణములు చెప్పబడుచున్నవి. సాధారణముగా హిందువులలో నూటికొక్కరుకూడా ఒకస్త్రీకన్న ఎక్కుడుభార్యలను పెండ్లాడువారుకానరారు. కానవచ్చిన ఆ ఒక్కరుకూడా అటుచేయుటకు కొన్నికారణాలుండును. అతడు కామచారిగానుండియుండవలెను. రెండవ సంబంధమువలన ఆస్తియేమైనా దొరకుచుండవచ్చును. మొదటి భార్య సదారోగిణియైయుండవచ్చును, లేక ఆమెవలన పుత్రసంతానము కలుగలేదేమో. పుత్రులులేనివారు నేరుగా పున్నామనరకమునకుపోయి అచ్చటచాలా ఘోరాలనుభవింతురని పౌరాణికులు బోధించినారు. ఆభయము ఇంచుమించు అందరి హిందువులను బాధించుచున్నది. ఈ కారణముచేత కొందరు మరొకస్త్రీని వివాహమాడుదురు. ఈ సందర్భములలో పుత్రులులేని కారణమొక్కటేవిచారణీయాంశమగును. తక్కినసందర్భాలలో రెండవవివాహము చెల్లకుండా వుండవలెను. దీనికిని హద్దులుండవలెను. వివాహమైన ౨౦ ఏండ్లకే సంతానముకలుగలేదను మిషపెట్టుకొనుటతగదు.

ఇట్టి కట్టుదిట్టములతో బహుభార్యాత్వపద్ధతిని నిషేధించిన ఎవ్వరికినీ ఆక్షేపణముండదని తలతుము. చిత్తుశాసనములో ఏమేమిషరతులను ఏర్పాటుచేసినారో మాకు తెలియదు. ఆశాసనము పూర్తిగా ప్రకటితమగుచో ప్రజాభిప్రాయమునకు సరియగు అవకాశముండగలదు. కానున్న ఈశాసనము బ్రిటిషిండియాహద్దువరకే వర్తించునుకాన హైద్రాబాదురాష్ట్ర సనాతనులు ఆందోళనపడనక్కరలేదు. ఆందోళనపడినను అది సవ్యమూకాదా న్యాయబద్ధముగానున్నదాలేదాఅని విమర్శించుటకు ముందుగా విచారించుకొనగలరు. బాల్యవివాహశాసనమునంటి అమాయకమైన శాసనమునే మొత్తిపారవైచిన మనరాష్ట్రశాసనసభలో ఇట్టిదేదియు ప్రవేశముకానేరదు. ఎవరునూ ప్రవేశపెట్టగూడదనియే మాయభిప్రాయము. ఒకటి రెండుతరాలవరకు యావద్భారతహిందూ పూర్వాచారములకు హైద్రాబాదు రాష్ట్రము తుదికేంద్రస్థానమగుగాక! సంస్కారులు ఓర్పుతో ప్రజాభిప్రాయమునుమార్చుటకై పట్టుదలతో కృషి,చేయుచుందురుగాక! 'కర్మణ్యేవాధికారస్తే మాఫలేషుకదాచన'

కీ॥ శే॥ డి. హెచ్. దేశాయి గారు

ఒరంగల్ జెయిలులో ౮ జూను తేదినాడు శ్రీయుత డి. హెచ్. దేశాయిగారు చనిపోయిరని వార్తాపత్రికలలో వచ్చెను. ఇతడు విద్యార్థిగానుండిన యువకుడు. ఉస్మానియాకళాశాలలో విద్యార్థిగానుండెను. ఇంచుమించు ౨౨-౨౩ ఏండ్లవాడు. చాలా ఉత్సాహవంతుడు. వందేమాతరం సంఘర్షణ మూడేండ్లక్రిందట ఉస్మానియావిద్యాపీఠ కళాశాలలో ఏర్పడినప్పుడు ఇతడు ప్రాముఖ్యతకు వచ్చెను. తర్వాత గతసంవత్సరం వందేమాతరం సమస్యఇంకను పరిష్కారము కాలేదని ఉపవాసదీక్ష వహింతునని ప్రకటించెను. కొందరుపెద్దలవిరోధముపై ఆయుద్యమమును తాత్కాలికముగా ఆపుకొనెను. తర్వాత రాష్ట్రములో విద్యావారమును కావించెను. ఇట్టియుత్సాహవంతుడు ఉత్సాహాధిక్యముచేత హద్దులుమీరియుండవచ్చును. ప్రభుత్వమువారతనిని నిర్బంధమందుంచి ఒరంగల్ జెయిలులోనుంచిరి. ఇప్పుడు అకస్మాత్తుగా పిడుగువంటివార్తను వినవలసివచ్చెను. ఇతడు రాత్రి 3 గంటలకు చనిపోయెననియు బంధువులు భార్య తలిదండ్రులు రాకముందే ౧౨ గంటలలోగా మధ్యాహ్నము 3 గంటలకు శవదహనం చేసిరనియు వినుచున్నాము. ఇతనిమరణము యువకులకును విద్యార్థివర్గమునకును తీరనినష్టము కలిగించినది. వీరియాత్మకు శాంతిని గోరుచున్నాము. వీరికుటుంబానికి మాసానుభూతిని వెల్లడించుచున్నాము.

వెట్టిచాకిరి బాధలు

[ఒ-వి] చిన్నజానంపేట ౧-౯-౫౧ఫ.

ఈగ్రామం వనపర్తి సంస్థానములోనిది. ఈఊరిలో మాదిగవారుకూడా ఉన్నారు-వీరిని వెట్టిచాకిరి. కానివీరికి ఇనాములుగాని జీతములుగాని లేవు-ఏప్రభుత్వాధికారియైనను గ్రామములోనికి వచ్చుటయేతడవుగా వీరుఅధికారులతో తమ బాధలనుగూర్చి మొరపెట్టుచుందురు. ఇంతమాత్రముతో ఆగక మాదిగవారు హైదరాబాదుకు గూడబోయి వనపర్తి మహారాణి గారిసన్నిధిలో దరఖాస్తురూపమున తమ మొరలను తెలియజేసినారు ఇట్టి మొరలనువిని దయగలమహారాణి గారు తమ తాలూక్దారునకు "వీరఅసలు ఇనాములున్నవా లేవా? ఏసంగతియు తెలుపవలెను" అనివ్రాయించిరి-ఇట్లువ్రాసియిప్పటికిసంవత్సరముగడచిపోయినది కాని తాలూక్దారుగారు ఏమిసమాధానమిచ్చిరో యింతవరకు బయటపడలేదు.

ఈసంస్థానములో బందోబస్తుకాకముందు రైతులు ఇట్టిపనివారలకు ఫుట్టికి తూము ధాన్యముచొప్పున ఇచ్చుచుండేవారు-కాని బందోబస్తు అయినపిదప యీపద్ధతిని రైతులు విడిచిపెట్టినారు-బందోబస్తుఅయి ఇప్పటికి ౫సంవత్సరములు కావచ్చినది, రైతులుగిజలిమ్ముటమానుకొనియు ఇట్టివారు వెట్టిచేయుచున్నారు-కావున సంస్థాన ధీమణులు యీ వెట్టివారికి పేదయదలచి ఇనాములనుగాని జీతములనుగాని ఇప్పించగలరని కోరుచున్నాము-

విజ్ఞానవర్ధని.

● దేశద్రోహికి చెప్పులహారం.

టిప్పుపాలించిన శ్రీరంగపట్నంకోటగోడదగ్గ ఒకచోట ఒకమట్టిదిబ్బ ఉంది- దానిక్రింద మీరుసాదిఖ్ అనేరాజద్రోహి పీనుగ ఉన్నది-వాడు టిప్పుసుల్తానుయొక్క కోశమంత్రి- టిప్పుపై యుద్ధము ప్రకటించి ఇంగ్లీషువారు శ్రీరంగపట్నమును ముట్టడించినప్పుడు వాడు ఇంగ్లీషువారిదగ్గ లంచంతీసుకొని కోటలోనికిదారియిచ్చెను-ఈసంగతి తెలిసి కోటలోనివారు,వాన్ని పట్టుకొనజూచిరి వాడుకోటనుండి తప్పించుకొని పారిపోజూచెను-కానిజనులువాన్నిపట్టుకొని చిత్రవధ చేసిచంపివేసిరి-వాడుచచ్చినచోటనే మన్నుపోసిపూడ్చివేసిరి-ఇప్పటికిని ఆగోరీమీదనే ముసల్మానులంతా వానిపై ఉమ్మివేసిపోతారు-టిప్పుపడిపోయినదినమునాడు నేన్నికూడా జనులుమరిచిపోరు-వీనిగోరీపై పాతచెప్పులు రాళ్లు పెట్టిపోతారు ... ...

● నిర్మల కత్తులు.

నిజాంరాష్ట్రములోని నిర్మలయున్నా ఇప్పుడునిజామాబాదుఅనిపేరుగలఇందూరుసూ పూర్వముతోమంచిఉక్కుపనులకు ప్రసిద్ధిగాంచియుండెను-డెమాస్కను (దిమిష్కు) నగరానికి ఇచ్చటినుండి మంచిఉక్కు కత్తులు ఎగుమతియగుచుండెను-కత్తులు,బల్లెములు.బాకులు, నానావిధమైనఆయుధాలన్నీ ఈస్థలమునుండి "హిందూస్థానములోని అన్నిప్రాంతాలకును ఎగుమతిఅగుచుండెను.

... ...

● ౨౦౦౦౦ భోగమువారు.

అబుల్ హసన్ తానీషా అనుగోల్కొండసుల్తాను చాలా విలాసపురుషుడు- రాజ్యభారం అక్కన్నమాదన్నలకుఅప్పగించి తానులీలావిలాసాలలో ప్రొద్దుపుచ్చుచుండెను- అతనిదర్బారులో ౨౦౦౦౦మంది భోగమువారుండేవారు-ప్రతిశుక్రవారము కోటలోని పెద్దబురుజులో ఆయనయెదుట వీరు నాట్యమాడేవారు-వీరికందరికిన్నీ ప్రత్యేకంగా ఇండ్లుకట్టించియుండెను- వీరియిండ్లదగ్గర ప్రత్యేకంగాకల్లుదుకాణాలు ఏర్పాటైయుండెను-వీరికిగాను ప్రతిదినము౧౨౦౦ బండ్లపై ౧౨౦౦కల్లుతిత్తులు వచ్చుచుండెను-అదంతయు వారిదప్పికమాత్రమే సరిపోవుచుండెను. ... ...

● చతురంగము

ఇదిఆటలలో చక్రవర్తియనతగ్గినట్టిది-దీనిని మొట్టమొదటకనిపెట్టినది హిందువులు- చతురంగబలములను యుద్ధములోనడిపించుపద్ధతిని ఆటలోనికిమార్చినారు-దీనిలో ఓపిక, తెలివి. చతురతఅనుభవము, ప్రజ్ఞ అన్నియుకావలెను-ఈఆటనుహిందువులు మొహెంజొదారో పుట్టకముందే యొన్నోశతాబ్దములకుముందు కనిపెట్టిరని చెప్పవచ్చు- నౌషీర్వాన్ అను పర్షియారాజు దీనిని నేర్చుకొనవలెనన్న అభిలాషగలిగి హిందూస్థానమునుండి చతురంగమూపలకను కాయలను, దాని నేర్పుగురువునురప్పించుకొనెను అని ఫిర్దౌసీ వ్రాసినాడు-రామాయణకాలములో ఈచతురంగపుఆట ప్రసిద్ధముగానుండెను-బాణుడు దీన్నివర్ణించెను-రుద్రటుడు తనకావ్యాలంకారములోను దీన్ని వర్ణించెను-

---

సత్సంగము

(ఒ-వి-) నారాయణపేట ౩౧-౫-౫౧ గతసోమవారము ఇక్కడసమాజమందిరములో సత్సంగసమావేశముజరిగెను- సమావేశానంతరము శ్రీ- పం. రామచంద్రరావు కల్యాణీగారు క్రిందితీర్మానమును ప్రతిపాదించిరి.

"నాగరకర్నూలులో శ్రీ సాంబమూర్తి సిద్ధాంతర్ష్ణగారిని, శ్రీ- కె- కాశస్వామిగారి నిరత్తితోకొట్టినదుంతిగిండ్రమ ప్రభుత్వమువారు తగినవిచారణసల్పి తగినశిక్షయివ్వవలెను-దీనికై హైదరాబాదుఆర్యప్రతినిధిసభవారు తగిన శ్రద్ధతీసికొని చర్యనువహింపవలెను"

ఈతీర్మానమును వి- నరసింహులుఆర్యగారు బలపరిచిరి,

గ్రామదుస్థితి

యువప్రముఖ్,

(ఒ-వి-) ౧-౯-౫౧ ఫ.

ఈగ్రామము కోంగల్ తాలూకాలోనిది- దీనిజనసంఖ్య ౧౦౦౦కుమించియుండును- ఇక్కడప్రతిసంవత్సరము ౧౨౫ రూ. లోకల్ ఫండు వసూలగుచున్నది- కానిగ్రామములోపారిశుధ్యపు ఏర్పాటులేవియులేవు- త్రోవలు దుర్గమములుగానున్నవి- రాత్రివేళబల్లుపడుచుట బహుప్రశయముగానుండును- వీధులలో పెంటపోగులు పిల్లపర్వతములవలె పెరుగుచున్నవి- ఇట్టిపెంట దిబ్బలుక్రిమియుండుటచేకలరా, మలేరియామున్నగువ్యాధులు సత్వరముగ వ్యాపింపగలవు- వీని మూలమున ఇప్పటికేదోమలు వృద్ధిపొందుచున్నవి- కనుక ఇట్టిబాధలతొలగించుటకై సర్కారువారు శీఘ్రముగా గ్రామములో పారిశుధ్యపు ఏర్పాటులుచేయింప గోరుచున్నాము,

(ఇట్టిపరిస్థితులులేని గ్రామమొచ్చటనైన కలదా?

గో. స.)

===

ఉ-ఉ-౮-౨రోజున సీతారాంబాగు ఆర్యసమాజముయొక్క ఉత్సవము మహావైభవముగా జరిగెను.

ఈసందర్భములో ఈక్రిందిఉపదేశకులుపన్యసించిరి,

శ్రీ పం-చంద్రపాల్ గారు, శ్రీ బి-జి-కేసర్కర్, రోహినీలాలుఆర్య,పం-రఘునాథ్ సింగు భజనికులు- కథానంతరం.పీనధ్వదరావు గారు వై.డి.జోషిగారికి "ప్రోగ్రాము యివ్వమని శ్రీశ్రీ ప్రభువుగారిని వేడుకొనిరి.

... ...

సెప్టోలుసప్లయిదినంతక్కువౌతుంది- హైద్రాబాదులో ఆల్కహాల్ వాసనవయింది ఇళ్ళలో ప్రచారములోనికివచ్చును- పెట్రోలులో ఆల్కహాల్ కలిపిఅమ్ముబడును- ఆల్కహాలెంత కలుపవలెనో మోటారుసొంతదారులు తెలిసికొనుటకై కరపత్రాలుఅచ్చువేసినారు- లేనిందు అధికారివద్ద తెలుసుకోవచ్చును- ఈఆల్కహాలు బోధగలోని చక్కెరకార్ఖానాయందు సిద్ధమైంది- ... ...

ప్రభాత్ పాఠశాలయొక్క తృతీయవార్షికోత్సవము ౧౦జూన్ ౧౯౪౨ శనివారము మొదలు ౧౪జూన్ ౧౯౪౨వరకు ధూళపేట మహాంకాళిదేవాలయం సమీపమున సరిజాల శెట్టిగారి భవనములో జరుగగలదు.

... ...

హైద్రాబాదు నగరములో ౧౫వాడలలో ప్రభుత్వమువారు ౩౦ధాన్య దుకాణాలను తెరిచినారు విర్పాటుచేయించినారు-అందుప్రభుత్వమువారేర్పాటుచేసిన ధరలప్రకారము ధాన్యము అమ్మబడును-ఇందుగ౫హిందూ లవి ౧౫ ముసల్మానులవి సగంసగం ఏర్పాటైనవి-వీరురూపాయికిఅర్ధణాలాభంకన్న ఎక్కువతీసుకోమని ఒప్పుకొన్నారు-దినంప్రొద్దునహానుండి ౧౧వరకు సాయంత్రముగనుండిరాత్రివరకు అమ్మెదురు- అధికారియొక్క సంతకముగలచీటీలు ఖరీదుచేసేవారికియ్యబడును-నూర్ఖాన్ బాజారు, అజ్జంపురా, ములకపేటమార్కెట్టు. లాల్ దర్వాజా ఛత్తాబజారు.మూడ్ కావి, చుడీబజారు.మంగల్ హాట్, నాంపల్లి.నారాయణగూడా, చెప్పల్ బజారు, ముషిరాబాదు పాలీబండ చారుమినారు. కోట్ల ఆలీజా. సుల్తాన్ బజారు జంగుబేబిడీ- ఈస్థలాలలో దుకాణాలేర్పాటైనవి-ప్రతిదుకాణంలో ౧౬ విధాలధాన్యాలు అమ్మబడును-ప్రభుత్వమువారు తెప్పించి ఈదుకాణాలకు సప్లయిచేయుదురు.

... ...

"సికింద్రాబాదు జాతీయసప్తాహము"వారి ఆధ్వర్యమున క్రింద జాతీయరక్షణసంఘం తాజా ౫గంటలకు సికింద్రాబాదు కలాసిగూడలో అమ్మవారిదేవాలయసమీపమున నొకబహిరంగసభ గావింపబడినది- అబద్దీలోనుండు శ్రీ పురుషాదులనేకమందివచ్చిరి-

ఈసంస్థయొక్క ముఖ్యోద్దేశ్యములను మనకర్తవ్యమునుగూర్చి శ్రీ మాడ్యం-శ్రీనివాసాచార్యులు గారు ఆరవభాషయందును శ్రీ యుత కే-వెంకటరావు శ్రీ గారు ఆంధ్రమునందును మాట్లాడుచు యుద్ధములవలభయముగా నాటికి కర్తవ్యమున్నదనియుమిత్రమండలివారిబలము హెచ్చుచున్నదనియు కాంబులకలనమనము భయపడునంతయములేదనియు రక్షించుకొనుటకు అనేక యాములున్నవనియు ఏ-ఆర్-పి-వారి యేర్పాట్లనుఅనుసరించిన మనకెట్టిహానియు కలుగనేరదనియు అనేకవిధముల బోధించిరి-

శత్రువుపుటకదేశ జయించినచో మనకుగలుగనున్నవిపత్తులను చెప్పుచు "జపాను,జర్మనీఏజెంట్లు మనప్రక్కనే యున్నారు-వారికి అయిదవకాలము వారందురు. వారిప్పుడు మనశత్రువులనుగూర్చియు వారిజయమునుగూర్చి యెూపాగండచేసి మనకునిరుత్సాహము కలుగజేయుటకెన్నియో చెప్పెదరు- అవినూటికినూరుఅబద్ధములే వాటిని విశ్వసించిమోసపోకుడు మనధైర్యము మనముస్థిరపరచి మనస్థలములనువిడిచి ఎచ్చటికి వెడలక ఇచ్చటనే మనకుసంపూర్ణవిజయము కలుగుటయేగాక మనఆస్తులను,మనప్రాణ్యాదిప్రాణముల రక్షించుకొందుము"అని అనేకవిధముల బోధించిరి.

ఆంధ్ర రాణి

మొన్న జరిగిన నవమాంధ్రమహిళాసభకు పూజ్య శ్రీమతి- రాణీ, అంబాబాయిరాజ్ వంత్ గారు [శ్రీమంతురాజా రాయరాయవర్జ రాజా శ్యామరాజాబహద్దరువారిసతీమణి] స్వహస్తాక్షరితో తెనుగులో శుభసందేశమును వ్రాసిపంపినారు- శ్రీరాణీగారు మహారాష్ట్రులు. అయినను వారిట్లువ్రాయుపడినారు "నేనుండుప్రాంతము తెనుగుదేశము తెనుగువారు ఈరాష్ట్రములోసగము కంటె యున్నారు- కావునసంఖ్యనుబట్టి వారిది మొదటిస్థానము. మహారాష్ట్రముదానితర్వాతిది, కావున నేను తెనుగులో సందేశము వ్రాసిపంపుట నావిధి" ఈవిధముగా వారుభావించుకొని ఇదివరలో నే తెనుగుఅభ్యాసముచేయుచువచ్చిరి- మొన్నటిఆంధ్రమహిళామహాసభకువచ్చి రాని తెనుగులో నేతప్పులున్నానకే శుభాకాంక్షను వ్యక్తీకరించుచు శుభసందేశమంపిరి- ఇంతటిభావవైశాల్యము గలవారు ఈరాష్ట్రములోనున్నందున మాకు కరారు- అందుచేతనేనిర్మలభావములను వ్యక్త పరచినందుకు- ఈకారణముచేత శ్రీమతి శ్రీఅంబాబాయిరాణీగారిని ఆంధ్రరాణి అనియేము కీర్తించి గౌరవించుచున్నాము, ఆంధ్రయముఖ్యభాషగాగల శ్రీప్రభువులు శ్రీమతిగారియుండి గుణపోషణము చేస్తురుగాక!

ఒకఆంధ్రమహిళ

బహద్దరు యార్జంగు గారి లేఖ

మ. ఘ. వః నిజాంగారికి

స్థానికపత్రికలో ౨౩అమర్దాదునాడుఇట్లుఒక బహద్దరుయార్జంగుబహద్దరుగారు మ.ఘ.వ. నిజాంగారిపేర వ్రాసినది ప్రకటితమైనది,

"మామా తాపితా మా ప్రభూ! శ్రీవారి రాజ్యభర్మాగముచూచి మాకండ్లలో హర్షాశ్రువులు నందబాష్పములవచ్చెను- హృదయముభక్తితో ప్రేమతో నిండిపోయెను- దేవదేవా! ఏప్రభువునీవు గట్టిగాటించు త్యాగభావముకా ననుగ్రహించితివో అట్టివారికి నిష్ఠదామనిపై ఇన్ని అనుగ్రహములింతప్రేమ? ప్రభూ? ఇది ఈజమునికానందముకలిగించినది-

ప్రభూ! వానందపిల్లలకు జాతీలబాధువులకు నారక్తముచుక్క అను మీకాళ్లపైబలిదానము చేయుదును- మీరుక్షేమముగాఉంటేనాకుభయలోకాలఐశ్వర్యముఅభించినట్లే- ఎందుకంటే ప్రభువుగారిఅస్తిత్వమువల్ల హిందూస్థానంలో ఇస్లాంమతానికి ముసల్మానులకును గౌరవ ప్రదమైయున్నది- మాప్రభువువెల్లప్పుడు సుఖముగా నుండవలెనని దేవునిప్రార్థింతుము- ఓదేవా! వీరి చిన్నచిన్నకష్టాలకుమాయిగామాప్రాణాలను గ్రహించుము."

దీనిపై శ్రీప్రభువుగారిట్లుఫార్సీలో వ్రాసినారు- "కొన్నిరోజులక్రిందట మాకేబహద్దరుయార్జంగురుక్క- చిన్నబిడ్డచనిపోయినప్పుడు మేము పరామర్శించియుంటిమి- దానికిప్రత్యుత్తరముగా యీలేఖవ్రాయబడినది-"

అరాంజు[illegible]బల్దా (నగరాలంకారశాఖలో)ఇచ్చుకొనుటకుపై ఒకఅకాష్టాంధ్ర పెట్టవలెనని మ.ఘ.వ. ప్రభువుగారుశాసించినారు-

... ...

నల్లగొండజిల్లాఫలవృక్షాలను ఈసంవత్సరము కైతులచేత ౧౦లక్షనాటించుటకైజిల్లాఅధికారులేర్పాటుచేసినారు-౧౯౩ఖోర్దాదునాడు జిల్లాఅంతటను ఈపనిజరుగును. ఫలవృక్షాలకొరకు ప్రతితాలూకాప్రధానస్థలములో అధికారులు కైతులకిచ్చుఏర్పాట్లుచేయుచున్నారు-

... ...

హైద్రాబాదుప్రభుత్వమువారుజొన్నలధరలను ఈక్రిందివిధముగా నిర్ణయించినారు—

ఔరంగాబాదులో	[illegible]	పల్లా
పర్బనీజిల్లాలో	[illegible]	,,
నాందేడు ,,	[illegible]	,,

... ...

బెజవాడనుండి బియ్యం దిగుమతిచేస్తామంటే కొలుడబ్బాలుదొరకవు- హైద్రాబాదు నగరంలో బియ్యంతక్కువైనవి- ధరలుఅందుచేతపెరుగుచున్నవి- కావునడబ్బాలుపంపు వెంటనేచేయుండని కైతేవారినిహైద్రాబాదు సికింద్రాబాదువర్తకులుకోరినారు-

... ...

దక్షిణలాలాగూడఇన్స్టిట్యూటుకుఉత్తరమున శ్రీదారంగములో [illegible] సాయంకాలము మిరాజాలదాడితుండి రక్షణనుగురించిన ప్రదర్శనముజరిగెను- సుమారు ౨౦౦౦మందికైత్యపనివారలుచూడవచ్చిరి- విమానాలుదాడిచేయునప్పుడు గడిబిడలేకుండ అందరును నెమ్మదిగా దాగుకొనుటవల్లఎవరికిదెబ్బలుతగులకుండ పోవునని నిదర్శనముచూపబడెను-దీనికివ్యతిరేకంగా కర్తించినచో దెబ్బలుఎట్లుఎక్కువగా తగులునో చూపబడెను-క్రిందపడినఫాస్ఫరస్ బాంబులనేమి చేయవలెనో మంటలనెట్లుచల్లార్చవలెనో చూపబడెను-

---

ప్రకటన

Krupp Deisel

మావద్ద క్రుప్ డీసిల్ లారీ మాడల్ 1936 ఒకటి మంచి పరిస్థితిలో అమ్మకమునకున్నది.

కావలెను

క్రుప్ డీసిల్ లారీపై పనిచేయుటకు పనితెలిసిన ఒక డ్రైవరు కావలయును. అభిలాషులు యీక్రింది పత్తాపై వచ్చి వివరములు తెలుసుకొనవలెను.

ప్రభాత్ ఆటోమొబైల్స్

సిద్ధియంబర్ బజార్ - హైద్రాబాదు

ఇస్తెహారు

ఇందువెంట సర్వజనులకు తెల్యపరచటమేమనగా దేవరకొండ తాలూక నామాపురము గ్రామములో నాపేర పట్టా వుండబడిననర్వేనెం-౨౦౩-౨౧౪-౨౧౭ల్లు మవాజి ౫/3 మహాప్సల్ 3౯౮౦ గల నల్లచర్యక్రింది తరిభూమి పూర్వము కంచుకట్ల రామస్వామి మాలీపటేలుదైయున్నందున నేను కొంతద్రవ్యమిచ్చి కొంటిని అదాలతులో రిజిష్టరుచేయు కాలమందు నాఅల్లుడైన తౌడోజు యల్లయ్య నిస్ఫు పొలం కావలయునని నన్ను విచారించి నందున బంధుత్వములోనమ్మి నమ్మికబుట్టి సమ్మతించితిని. వెంటనే రామస్వామితో చెప్పి మాఉభయులపేర అదాలతులో బయినామా రిజిష్టరిచేయించుకొని మొక్బాల్ డిగిరీ పొందితిమి. నిస్ఫుభాగమునకగు రొక్కము అప్పట్లో తనవద్ద లేనికారణమున కొంతగడవుకోరెనుకాని గడవుకాలము గతించుటచే రూపాయీలు అడిగితిని. పనివెళ్ళుటచే యేవేవో వుజర్లు చెప్పతుండెను. రఖం యిచ్చు పర్యంతరము పొలముపై ఖబ్జాయివ్వనని నిరాకరించితిని. అతడూరకుండెను. నేటికి యేండ్లుగడిచినను నిస్ఫుభాగము రొక్కము నాకుయిచ్చి నానుండి ఖబ్జాపొందడాయెను. నేనే సేద్యముచేస్తూ సాలీం భూమిపై ఖాబిజునైయున్నాను. కావున ఎవరేకాని తౌడోజుయల్లయ్య సా॥ యింజమూరు జాగీరువారితో నదరుభూములలో యెంతభాగమైనను, సాలీంఅయినను యేమూపకముగానైనను తీసుకొనవద్దు. అతనికి దానవిక్రయాదులకేమాత్రము హక్కులేదు. ఖబ్జాయున్నులేదు.కావున నానమ్మతిగైకొనక యెవరైనభూమిని తీసుకున్నచో నాకుకలుగునష్టము భరింపవలసియుండును. కావునఅందరికి విశదపరచనైనది.

ఇట్లు

౩౦అమర్దాదు ౧౩౫౧ఫ. | ముపేశ్వరంగోపాలంకేలుర్చుయ్య సా॥ నామాపురం తా॥ దేవరకొండ

హిమాలయప్రదేశమున ప్రఖ్యాతిగాంచిన యోగిరాజ్ మహారాజ్ జ్ఞానేశ్వర్ శిష్యుడైన

యోగిరాజ్ ప్రొఫెసర్ బి. దాస్

"మెస్మరిజం, హిప్నాటిజం' లలో ప్రసిద్ధుడు" హైదరాబాదుకు వచ్చినారు.



1936సంవత్సరమునుండి హిందూస్థానములో సంచారముచేయుచు తమ నత్శక్తియొక్క మహాత్మ్యముతో ఆశ్చర్యము కలిగించుచున్నారు యోగిరాజ్ గారు [illegible]పూజచేసి సిద్ధినందినవారు. వారు తమ దైవశక్తిచే ఎంత భయంకరమగు వ్యాధులైనను అనగా క్షయ,దగ్గుదమ్ము, పాశదగ్గులు, పక్షవాతము, మూర్ఛ, పిచ్చి, సెగవ్యాధి, కుష్ఠు,మేహరోగము, కలరా, అరికాళ్లు మొదలగువాటిచికిత్స చేయుదురు- స్త్రీలకు సంతానము కలుగకుండుట, ఏదైనదోషమువల్ల పూర్తిగా ఆగిపోయినచో మూడురోజులలో నయము చేయుదురు-ఇంతేకాక మీ హృదయమునందలి విషయములను తమనత్శక్తిచే కనుగొందురు-తమ జాతకమునూడ పూర్తిగా వ్రాసియివ్వబడును- కోటు ఎవరైనవశపరచుకొనుటను ప్రత్యేకయంత్రము యివ్వబడును జిల్లాలవారు 3 ప్రశ్నలను రెండురూపాయిల మనియార్డరుతో కవరు పంపినచో ఆప్రశ్నలకుత్తరము జవాబు టపాద్వారా పొందగలరు. ఇంతకుపూర్వము లోనే చాలామంది లాభముపొందియున్నారు చనిపోయిన మీబంధువులఫోటోలు అద్దముపైతయారుచేయబడును. కలియుటకాలము, ఉదయం 8 నుండి 12, సాయం 4నుండి 7

ప్రైవేట్ సెక్రటరీ- ఆర్ చందర్

గది నెం 7 రాయల్ హోటల్, నాంపల్లి, హైదరాబాదు- ఫోన్ నెం 3462.

Khon & Sons

హైద్రాబాదుబజారుదరలు

[illegible]

పల్లా [illegible] కొన్నిముఖ్యమగుధరలన్ని [illegible]

వస్తువు	పల్లా [illegible] ధర
	రూ. అ. పై.
కిచిడిసాంబర్లు	[illegible] నుండి [illegible] వరకు
సంబర్లు	[illegible]
ఢిల్లీలోగాలు	[illegible]
రాంసాగర్లు	[illegible]
నావగ్రాం	[illegible] సాలవి
,,	[illegible] కొత్తవి
అర్కాటి	[illegible] కొత్తవి
,,	[illegible] సాతవి
గోదామణి	[illegible]
యిడుములు	[illegible]
దేశావి	[illegible] వరకు
గోధుమలు	[illegible]
సర్బతి	[illegible] అన్నిరకము
బన్సీ	[illegible] వరకు
అమ్మకీ	[illegible]
పోటిరా	[illegible]
ఎఱ్ఱగోధుమలు	[illegible]
తెల్లజొన్నలు	[illegible] నుండి [illegible] వరకు
పచ్చజొన్నలు	[illegible]
శనగలు	[illegible] వరకు
కందులు యొర్రవి	[illegible]
మినుములు	[illegible]
ఉలవలు	[illegible]
సజ్జలు	[illegible]
పప్పులు	
శనగ పప్పు	3౦
కంది ,,	3౦
కిరిశనగ ,,	[illegible]
ఉలవ ,,	[illegible]
మినప ,,	[illegible]
పెసర ,,	[illegible]
బెల్లము	[illegible]
ఉప్పు	[illegible]
వుల్లిగడ్డ	[illegible]
వనుస నూనెలు	[illegible] నుండి [illegible] వరకు కొత్త
దక్కన్ రూపాయలు [౮౦ తోల్లు]	
నావా	[illegible]
బొంబాయి	[illegible]
మద్రాసు	[illegible]
నిజామాబాదు	[illegible]
ఎరుపక్కర	[illegible]
తెల్లచక్కెర	[illegible]
ఎల్లిగడ్డ మణుగు	[illegible]
అల్లం	[illegible]
మణుగు	[illegible]
కొబ్బెరకాయ	[illegible]
కుసుమనూనె	[illegible]
నువ్వులనూనె	[illegible]
వేరుశెనగనూనె	[illegible]
కిరోసిన్ (గ్యాలన్, [illegible])	[illegible]
నెయ్యి మూడు ౮౦ తోల్లు	
ఓడరు నెయ్యి	[illegible]
నిజం గావా	[illegible]
వనస్పతి నెయ్యి	[illegible]
ఆముదాలు	[illegible]
వేరుశెనగ	[illegible]
కప్పు	[illegible]
బంగారు తులం	[illegible]
వెండి ౧౦౦ తు	[illegible]
,, తు	[illegible]
నవరసు	[illegible]
మాంసం	
పాలిక కల్లార్లు	[illegible]
కల్లారుకు పాలీలు	[illegible]

[illegible] ధరలు ఇదివరలో వచ్చిన మండు ప్రకటించినట్లే యున్నవి. మార్పులేదు.

బొంబాయి ధరలు

([illegible] తేదీన)

		రూ. అ. పై.
([illegible] తేదీన)		
వెండి(తయారు)	[illegible]	[illegible]
,, (వరంటుకబాయిదా)	[illegible]	[illegible]
బంగారు (తయారు)	[illegible]	[illegible]
,, (వరంటుకబాయిదా)	[illegible]	[illegible]

గమనిక:-

ధరలు హెచ్చుతగ్గులకు పరిశీలించి తెలుపుచుందుము. అయినను ఏదైన పొరపాట్లుండిన వానికి మేము బాధ్యులము కాము.

ఇండియా, చైనాలకు విమానాల అవసరము

అమెరికా సంయుక్త రాష్ట్రములో భారతదేశ ప్రతినిధిఏజంటుజనరల్ అగు సర్ గిరిజాశంకర బాజ్పాయిగారు ఆ రాష్ట్రమందలి కాలిఫోర్నియాలో పసాడెనాలో, టెక్నాలజీ ఇన్స్టిట్యూటునందు ఉపన్యసించుచు అఖిలభారతకాంగ్రెసు పరిషత్తు అహింసనుగురించియు సహాయ నిరాకరణమును గురించియు గావించిన ఉపన్యాసము శత్రుప్రతిఘటనకు భారతదేశ సంకల్పమునుగురించి అనుమానము కలిగించినదనియు, భారతదేశమును కేవలము ఆదేశముకొరకే గాక చైనాకొరకైనను నిల్పుకొనవలసియుండునదనియు, ఇండియా చైనాలు సఫలముగనట్లు శత్రుప్రతిఘటన చేయుటకు అవసరమైన పరికరములను వాటికి పంపవలెననియు చెప్పిరి- "ఈ రెండుదేశాలకును మనుష్యబలము లేదు- ఈ రెండుదేశాలకును విమానములు వెంటనే అవసరముగ నున్నవి- యుద్ధమునకు ముఖ్యములైన ఈ పరికరములను వెంటనే ప్రయోజనసిద్ధికి ఉపయోగించునట్లు అమెరికా సంయుక్త రాష్ట్రములవారు పంపగలరని ఈ రెండుదేశాలును ఎదురుచూచుచున్నవి."

'నేషనల్ హెరాల్డు' పక్షాన జవహర్లాలుగారి విజ్ఞప్తి

సంయుక్తరాష్ట్రప్రభుత్వమువారు 'నేషనల్ హెరాల్డు' పత్రిక పూర్వము ప్రభుత్వమువారికి సమర్పించుకొనియుండిన ౬,౦౦౦ రూపాయల ధరావత్తులను జప్తుపరచుకొని, మరల ఇప్పుడు రూ ౧౨,౦౦౦ల ధరావత్తును ఆపత్రికనుండి అపేక్షించినారు- మొత్తమునకై ధనసహాయము చేయవలసినదని పండిత జవహర్లాలుగారు ఆపత్రికయొక్క సంపాదకీయవ్యాసములో విజ్ఞప్తి చేసినారు- ఆ విజ్ఞప్తిలోని కొన్ని భాగములిట ఉదహృతములైనవి:—

... ...

ఈ ప్రభుత్వమునకు తెలుపవలెను, మాపనులవిన ఇష్టములేదని భయపడుచున్నాను- ఈ ప్రభుత్వము 'హెరాల్డు'ను చంపుటకై కంకణముకట్టుకొనియున్నట్లు చిరకాలమునుండి ఇదంతయు నాచెవిలో కూయుచున్నది- ఈ ప్రభుత్వము మాకు సమ్మతము కాదని తెలుపుకొనవలసియున్నది- భారతదేశమందు ఇట్టి ప్రభుత్వముల కార్యక్రమముగా తుదముట్టించగలపరిస్థితులను ప్రజలమనస్సునందును, ఇతరత్రను కలిగించుట మా ప్రధాన ధర్మములలో నొకటిగనున్నది.

... ...

వానికర్మానుభోగ కాలమువచ్చినది- నీడను చూచి బెదరిపడుచు అదిరిపడుచున్న పత్యము నగనటలేదు- వివేకముదా ఇక్కెన్నకో వదలిపోయినది- కర్మకాండము దానిప్రక్కనుండా దాటిపోయినది- సామ్రాజ్య ప్రయోజనము దాని భవితవ్యత తీర్చుకొని పోవుచు నున్నది.

"మేము ఈ కష్టములనన్నిటిని తప్పించుకొని జీవించగలము- ఈ సామ్రాజ్యమున్ను, ఈ ప్రభుత్వమున్ను పోగలదు- కానీ తామిమాస సంవత్సరములలో మేము చేయవలసినదియు, హెరాల్డు చేయవలసినదియు ఎంతయో ఉండగలదు- కాబట్టి మామిత్రులు ఎక్కడనున్నను వెంటనే మాసహాయానికై వచ్చి, పెద్దమొత్తములను చిన్నమొత్తములను పంపించినచో వారలును, మేమును ఈ క్రొత్తకష్టమును దాటుకొనగల్గుదుమని మేము విన్నవించుచున్నాము."

కొన్ని తెలిసికొనదగిన విషయములు

నేడు భారతదేశములో లైసెన్సు పొందిన రేడియో సెట్టులు ౧౪౨,౦౦౦ఉన్నవి- ఒక్కొక్కదానికి అయిదుగురుచొప్పున శ్రోతలను నిర్ణయింపవచ్చును-

... ...

భారతదేశపు కాగిదపుయంత్రాగారములలో ౧౨౦౦౦౦టన్నుల కాగితముగరకు ఉత్పత్తిచేయవచ్చును- కాని భారతదేశములో ౧౫౦౦౦౦టన్నుల కాగితము అవసరముగుచున్నది- అందువల్ల ప్రభుత్వమువారు తమకార్యాలయములన్నిటిలో కలిసి కాగితమును మట్టుపరముగా వాడి ౫౦౦౦టన్నుల కాగితపువాడుకను తగ్గించుకొనదలచినారు:

... ...

ప్రభుత్వకార్యాలయములలో ఉపయోగార్థమై సెంట్రల్ స్టేషనరీ ఆఫీసు ద్వారా ఇదివరకు నెలకు ౨౦౦ టైపు రైటరులను కొనుచుండెడివారు ఇప్పుడు నెలకు ౩౦ కొనుచున్నారు-

... ...

భారతదేశములో ఎరవుగా పండే ద్రాక్ష ఇతరదేశాలలో అనేకములలో పండే పంటగా ఉమించియున్నది. భారతదేశములో ఇప్పటి పంటకంటె పదింతలు పండునట్లు చేయవచ్చునని వ్యవసాయపరిశ్రమాధికారిగారు తలంచుచున్నారు. ఇట్లు హెచ్చించినచో ద్రాక్షవల్ల ఇప్పుడువచ్చుచున్న ఆదాయముకంటె రూ ౩ లక్షలు ఎక్కువగా రాగలదు-

... ...

౧౯౩౯-౪౦లో బ్రిటిషు ఇండియాలో ౩,౪౫౭ బాలురకున్న పాఠశాలలును, ౪,౫౫౭బాలికలకున్న పాఠశాలలును ఉండెను- అంతకుపూర్వమువిట బాలురకు ౩౧,౬౯౯, బాలికలకు ౪౧౩ కున్న పాఠశాలలుండినవి- విద్యార్థులసంఖ్యలో పూర్వపు ఏటికంటె ౬,౪౨,౩౯౦ హెచ్చుటచే ౧౯౩౯-౪౦లో ౧,౧౦,౯౫,౯౯౦ అయినది విద్యార్థులసంఖ్య పూర్వపు ఏటికన్నా ౧౯౪౦లో హెచ్చి ౧౯౪౩౭౯ అయినది-

ఇదే ౧౯౩౯-౪౦లో బ్రిటిషిండియాయందు ౩౦౪ఆర్ట్సు కాలేజీలు శ్రీప్రయుక్తులకలిసి ఉపయోగపడుచుండెను- అంతకుపూర్వసంవత్సరము ౨౮౧మాత్రమే యుండెను- వాటిలో విద్యార్థులు పూర్వసంవత్సరములోకంటె ౯౧౫౪గురు ఎక్కువ హెచ్చుటచే మొత్తము ౧౨౯౯౦౮మంది అయిరి- విద్యార్థినులు పూర్వసంవత్సరములోకంటె ౧౬౩౯మంది హెచ్చుటచే ౯౫౧౫మంది అయిరి.

భారతదేశంలో మలేరియావల్ల ప్రతిఏట ౧౦ లక్షల మంది మరణించుచున్నారు- ప్రతిఏట ౧౦కోట్లమందికి ఈరోగము వచ్చుచుండును- అందువల్ల ఈ దేశములో ప్రజారోగ్య సమస్యలలో మలేరియా మించినదిలేదు-

... ...

భారతదేశములో ప్రధానముగ పండు ఆహారములైనవి ముఖ్యములైనపంటలలో అలుగడ్డయొకటి- ప్రతిఏట ౯ కోట్లరూపాయల అలుగడ్డ పండించబడుచున్నది- ఇదిచాలక ఇంకను ౧౦లక్షల మణుగుల అలుగడ్డ ఇతరదేశములనుండి ఇక్కడికి తెప్పించబడుచున్నది-

... ...

బ్రిటిషుఇండియాలో ౧౯౩౯-౪౦లో విద్యుత్ అయినఖర్చు రూ ౨౫కోట్లు- దీనికిపూర్వసంవత్సరముకంటె ౧౯కోట్లలక్షల రూపాయలు లోపాయలు హెచ్చినవి మాట-

... ...

బాంకులోఉండే "ఇండియన్ ల్యాకు రీసర్చి ఇన్స్టిట్యూటుయొక్కయు, అండర్ సెల్లాకు రీసర్చి బ్యూరోయొక్కయు పరిశోధనలవల్ల ఇప్పుడు లక్కను వార్నీషులు మున్నగువాటిలో ఉపయోగించుచున్నారు- ౧౯౪౦-౪౧లో మొత్తము రాజ్యములకు భారతదేశమునుండి ఎగుమతి చేయబడినది-

... ...

ఫిలిప్పైనుదీవులు కావావు బ్రిటిషుదీవులయందలి- మొత్తముపాటి వైశాల్యము ౧౧౪౦౦౦ చదరపుమైళ్లు- జనసంఖ్య ౧౬౦౦౦౦౦౦, అనగా ఇది దాదాపు హైదరాబాదు సంస్థానపు జనసంఖ్యయే.

మాల్టాద్వీపచదరపు మైళ్ళ వైశాల్యముగల చిన్నదీవి-

... ...

సామ్రాజ్య వ్యవసాయ పరిశోధకమండలి వారు చేసినపరిశోధనలవల్ల పిగరెట్లకు కావలసినపుంచిపొగాకును భారతదేశంలోనడియాదు, గుంటూరు, సాలూరు, విలాసపూరు, వరంగల్లులలోపండించవచ్చునని తెలిసినది-

... ...

బ్రిటిషుదేశములో ౪౦౦మంది భారతీయ వైద్యులు వైద్యవృత్తిలోనున్నారు- వారలలో౧౦౦మంది లండనులో నున్నారు. ఆడాక్టరులలో ఒకరు లండనునగరంలో ఒక ముఖ్యమైన బరోయొక్క మేయరుగా ఎన్నికొనబడెను- బ్రిటనులో భారతీయ న్యాయవాదులు చాలతక్కువనుంది-

... ...

హిందూమహాసముద్రములో మడగాస్కరు దీవికు మూరు ౧౦౦౦మైళ్ల పొడవు ౩౫౦ మైళ్ల వెడల్పు ప్రపంచములో పెద్దదీవులవరుసలో నాలుగవదనుకొను- దీనివైశాల్యము ౨,౨౮,౦౦౦ చదరపు మైళ్లు, ఈదీవి ౧౮౯౬లో ఫ్రెంచివారి అధీనమాయెను- ఇప్పుడుఇది ఫ్రాన్సులో విషీప్రభుత్వము వారిసొత్తు-

... ...

౧౯౪౦-౪౧లో ఇండియాలో ౨౫౩౩౫ టపాఖానాలుండెను.

... ...

విలాంతర్గామలనుండి శత్రువులనౌకలపై ప్రయోగించుటార్పిడో అనుఅస్త్రము ౨౨ అడుగులపొడవుగల్గి ౨౧అంగుళముల వ్యాసార్థము కలిగియుండును. ఇదిగంటకు ౫౦మైళ్ళ వేగంతోపోవును. ఇందులో ౬౦౦ భాగాలున్నవి-ఇదిఒక్కొక్కటి ౭౦౦౦రూపాయలు వెలచేయును-ఇప్పుడు జరుగుచున్న ఈయుద్ధములోటార్పిడోలు చేసినంత నష్టముకంటె మరేదియు చేసియుండలేదు-

... ...

ఇండియాలో ౧౯౪౦-౪౧లో సరాసరిప్రతిరోజు విలాసముప్రాయమైన ౨౧౬ వస్తువులు టపాలో వేయబడినవి- వీటిని విప్పిచూడగా చెక్కులరూపాయలనోట్లు నాణ్యములుండెను- ఈ వస్తువులు పంపించినవారికి విలాసం బారలకో ఇవ్వబడినవి-

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

1948 సంవత్సరపు 3 o/o డిఫెన్సు బాండ్లు కొనువారికై సెంట్రల్ బ్యాంకువారి ప్రత్యేకస్కీం.

(1) సెంట్రల్ బ్యాంకు అఫ్ ఇండియా లిమిటెడ్ వారు 1946 సంవత్సరపు 3o/o డిఫెన్సు బాండ్లు ప్రకటింపబడినరేటుప్రకారము యిత్తురు.

(2) బాండ్లకొరకు దరఖాస్తుచేయువారు తాముబాండ్లుకోరిన మొత్తములో ప్రతిశతి 5 వరకు ముందుగా చెల్లింపవలెయును. రు. 100 లకు అంతకుపైనగాని దరఖాస్తులు తీసికొనబడును.

(3) తరువాత బాండ్లమొత్తము యీక్రిందివిధముగా చెల్లింపవలెయును. మొదటి మూడు నెలలవరకు ప్రతిశతి 5 గాని అంతకెక్కువగాని చెల్లింపవలెయును, మిగతమొత్తము దరఖాస్తుచేసిన తేదినుండి రెండుసంవత్సరములలోగా కొన్ని వాయిదాలచొప్పున పూరముచెల్లింపవలెయును.

(4) బాండు విలువపూర్తిచేయుటకై చెల్లింపడిన కిస్తుమొత్తములపై బ్యాంకువారు నూటికి 2 1/2 వంతున వడ్డియిచ్చెదరు,

(5) పూర్తి మొత్తముచెల్లించిన తరువాత బాండ్లుయివ్వబడును.

(6) బాండు మొత్తముపూర్తిగా చెల్లించినతరువాత ప్రతిశతి 3 1/2 వడ్డీలెక్కపోయి, బాండు యివ్వబడినతేదీనుండి సరియైనవడ్డీ చెల్లింపబడును

(7) బాండుయొక్క పూర్తి మొత్తమును చెల్లించకముందే అత్యవసరమైనయెడల బ్యాంకువారు దానిని మార్కెటురేటుప్రకారము ఏమియుకమిషను లేకుండ సేయిచ్చి దానిపైయుంకా చెల్లింపవలసినపైకమును పట్టుకొని మిగతపైకమునిత్తురు.

హైదరాబాదు-దక్కను [illegible] } మేనేజరు. కె. జె. వికాజీ

గోలకొండ గ్రంథాలయము

"ఖాదీ"

ప్రతిమార్చనము. (మూర్తి పూజ)

సంపాదకుడు-శ్రీ సీతారామశర్మ,

"చేతావని ఖండన"

'తెనుగురహస్యత్రయము'

రేవాప్రభువుపై విచారణకమిటీ

విచారణసమితివారు ఈక్రిందిఅంశములనుగురించి విచారణచేయవలసియుందురు-

బాధ్యతాయుత ప్రభుత్వమునకైఆందోళన

బ్రిటిషిండియాకు ఏకపత్నీవ్రత శాసనము

హిందూవివాహములకుసంబంధించిన శాసనము ... శాసనము ఇండియాప్రభుత్వమువారి గెజెటులో ప్రకటించబడినది ...

డాక్టర్ రాఘవేంద్రరావుగారు

పనియందుశ్రద్ధకు విచిత్ర నిదర్శనము

"అబ్బా, ఇప్పుడున్నన్ను కదలించవద్దు!" ...

చందా వివరాలు
సంవత్సరము చందా ౭ రూపాయిలు
ఆరునెలలకు ,, ౪-౦-౦
బ్రిటిషిండియాలో సంవత్సరము చందా ఒకరూపాయి అదనం
విడిప్రతి ౦-౧-౬
పాతపత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only popular paper that reaches the masses in the Dominions

Best Medium For Advertisement

Volu 17 — No 11 | *Published on every Monday and Thursday — Hyderabad Dn.* | **11—6—1942**

'ఖాన్‌దాన్'

(౧-౬-౪౨ నాడు హైదరాబాదు నిషత్ టాకీసులో "ఖాన్‌దాన్" చిత్రము యొక్క ప్రత్యేక ప్రదర్శనము జరిగింది ఇది 'పంచోలీ ఆర్టుపిక్చర్సు' వారి చిత్రము ఉర్దూచిత్రము సంపూర్ణ కాలము ఉత్తమ గీతాలు, అనగా వేషధారణాదులు ఆరంభములోనే ఆనందదాయకమయినవి. చిత్రములో వంశప్రతిష్ఠను భగ్నమొనరించి, కోపములో వచ్చేడి అపకీర్తి, ఆట్టి అపకీర్తి పాలయినవాడు మరల తనవ్యక్తిత్వమును నిల్పుకొనుటకై రొట్టికష్టములెన్నో పడవలసియుండునో యిందలి 'అక్బర్' పాత్రము అమితంగా వ్యక్తమయినది

"అక్బర్" ఒక గొప్పయింటిబిడ్డ అనేక కోర్కెల కుమారుడున్నాడు. [illegible] సంపాదించినాడు కొంతకాలము [illegible] చాలా [illegible] తెలిసి [illegible] తక్షణముగా కారాగారవాసము సిద్ధించినది [illegible] సందర్భములో ఖైదీలవిడుదల [illegible] తన భార్య [illegible] తెలిసింది, కాని [illegible] "అక్బర్" [illegible] చెల్లలేదు. [illegible]

[illegible]

హాస్యకొన్నపైపోయిన కండానేరముపై ఆక్షేపణ

[illegible] ఆ సేనలో నివారలు కరిష్టమైనతరిఫీజు పొందినవారని [illegible] యుద్ధపరికరములు చాలినంత లేకుండెననియు కనడా శాసనసభలోని కన్సర్వేటివుపార్టీ సభ్యులు ఆవిషయమై విచారణచేయించవలెనని ఒత్తిడిచేసిరి— ప్రభుత్వమువారు నియోగించు విచారణసమితివారి నివేదిక [illegible] కనడా శాసనసభరొక్క ప్రథమశాఖలో [illegible] ప్రవేశపెట్టబడెను— ఆ సేనలో నూరింట ఆరుగురు మాత్రమే పరిపూర్ణమైన శిక్షణలేనివారనియు [illegible] సేనయుం [illegible] విచారణ సమితివారు అభిప్రాయమిచ్చిరి—

నౌకావిధ్వంసాలు

[illegible]

హంగరీలో యుద్ధకార్యాలలో స్త్రీలు

హంగరీలో గల పదుమూడు ఏండ్లు మొదలుకొని [illegible] వయస్సుగల స్త్రీపురుషులనందరిని యుద్ధసంబంధములైన పనులకు నిర్బంధముగా పిలిపించవచ్చునని ఆజ్ఞ చేయబడినది,

బల్గేరియా, హంగరీ, రుమేనియాలపై అమెరికాయుద్ధప్రకటన

బల్గేరియా, హంగరీ, రుమేనియాలపై అమెరికా యుద్ధప్రకటన చేయవలెనని రూజ్వెల్టుగారు చేసినసూచనను అమెరికా శాసనసభలో నిరెండు శాఖలవారలును ఆమోదించినారు. ఆయుద్ధప్రకటనపత్రముపై రూజ్వెల్టుగారి సంతకము కూడ జరిగినది— ఈయుద్ధప్రకటనపత్రములో ఉన్నమాటలలో విశేషమేమన యుద్ధము అమెరికా ప్రభుత్వమును ప్రజలున్నకలిసి హంగరీ, రుమేనియా, బల్గేరియా ప్రభుత్వములపై చేయబడినట్లు ప్రకటింపబడినదేగాని ప్రజలపై చేయబడినట్లు చెప్పబడలేదు రూజ్వెల్టుగారిభావమేమనగా ఈమూడు రాజ్యాల ప్రభుత్వములు తమప్రజలచే ప్రేరితములైగాక కేవలము హిట్లరు ప్రేరణచేతనే అమెరికాపై యుద్ధప్రకటనగావించినవి గనుక ఆదేశీయప్రజలపై యుద్ధప్రకటనచేయవలసిలేదు,

---

నా పెదపాలెం ప్రయాణం

మొదటిపేజి తరువాయి

[illegible] రెండుపరిచయవాక్యాలు తెలిపినారు. [illegible] స్వాములవారు [illegible] తర్వాత ఒక శిష్యుడువచ్చి "స్వామీ [illegible] పుచ్చుకుంటారా" అంటే [illegible] "ఇప్పుడు వీలులేదు— [illegible]" అన్నట్లుగానే [illegible] మాట్లాడగలను అందువిద్వత్సభలో ఏదోతోచినట్లుమాట్లాడినాను. [illegible] అది రక్షించినది— ఏదోదబదబా [illegible] ఇక సెలవుతీసికొని బయటపడినాను

రైలు ౭ గంటలరాత్రి బయలుదేరవలసియుండెను— కాని ౧౧-గంటలకు బయలుదేరింది. ప్రొద్దున హైదరాబాదుకు ౭-గంటలకు చేరవలసియుండెను— తాళ్సారంగా ౧౧-గంటలకు చేరింది— ప్రయాణం చాలా విసిగించింది— ఇక ఇట్టి ప్రయాణం చేయగూడదనుకున్నాను [illegible],

---

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L